*చిన్ననాటి అనుభవాలు జ్ఞాపకం చేసుకొనడానికి బావుంటాయిగాని, వాటి అనుభూతి తిరిగి పొందాలని ప్రయత్నిస్తే ఎదురయేది రసాభాసే!*

## అతడు


రంగరాజపురంలో, క్రొత్తగా కట్టే మా ఫ్యాక్టరీకి నన్ను ఇంజనీరుగా పంపుతున్నారంటే యెగిరి గంతేశాను.

ఎందుకంటే, అక్కడ చిన్నప్పుడు చదువుకున్నాను. అక్కడ కృష్ణా నది, వేణుగోపాలస్వామి ఆలయం, కొండప్రక్కగావున్న హైస్కూల్, చిన్ననాటి మిత్రులు, ఆనాటి జ్ఞాపకాలు అన్నీ మనసులో మెదిలి ఒళ్ళు పులకించింది. మా ఆవిడ కావిషయం చెప్తే ఆమె మొహం అదోలాబెట్టి "నే రాను ఆ వెధవ వూరు! హాయిగా రిజైన్‌చేసి వేరే కంపెనీలో చేరండి!" అంది.

ఆశ్చర్యపోయాను. ఆ వూరు పేరు చెప్పగానే ఇంత ఖరాఖండీగా కొట్టేసి పారేస్తుందనుకోలేదు. కోపం చల్లారేక తీరిగ్గా వున్నప్పుడు. ఆవిడను మళ్ళీ కదిలించాను. "అదికాదు! అనూ! రంగరాజపురం వెడితే ఖర్చు తక్కువ! పైగా స్పెషల్ ఎలవెన్సు యిస్తారు. కోరినంత తీరిక. మంచి పాలు, నెయ్యి. ప్రశాంత వాతావరణం! అక్కడికొచ్చి నాలుగు రోజులున్నావంటే. మళ్ళీ యిక్కడకు రమ్మన్నా రాలేవు! ఆలోచించు!" అని చెప్పాను, కళ్ళముందు భూతల స్వర్గం చూపెడుతూ!

మా ఆవిడకు ఏదన్నా నచ్చకపోతే, ఆ విషయం ఆ మొహంలో స్పష్టంగా కనబడుతుంది. మనసులోని ఆలోచన, మొహంలో, అద్దంలోవలె గోచరమవుతుంది! అలా వున్నా, అందంగానే నా

# చివరకు మిగులునది



ఎన్. తారకరామారావు

కళ్ళకు కనబడుతుంది! అది వేరే విషయం! పెళ్ళయిన క్రొత్తలో ఆ అందం చూసి భ్రమసి. కట్నం కూడా ఆశించకుండా. పెళ్ళిచేసుకున్నానని నలుగురికీ చెప్పగా విన్నది! స్వతహాగా అందగత్తెనన్న. అహం కొద్దిగా వుండనే వుంది.

"నీ అభ్యంతరం ఏమిటో చెప్పు."

అనురాధ నవ్వి "మహాప్రభూ, చిత్తగించండి!"

ఇలా అంది. "చూడండి. మీరు చిన్నప్పుడు చదువుకున్న వూరు అన్న భ్రమలో రంగరాజపురం వెడదామని సరదాపడుతున్నారు. బాగానే వుంది! ఆలోచించండి. పిల్లలు రెండు మూడు క్లాసుల్లో వున్నారు. ఇంగ్లీష్ మీడియం! అక్కడ ఆ కుగ్రామం వెడితే, వీళ్ళ చదువేంగాను? అక్కడ దుమ్ములో. పేడలో పడి తిరిగి. వచ్చిన రెండు అక్షరం ముక్కలు. ఆటకెక్కిస్తారు. రోగాలకు రొప్పులకు మందిచ్చే నాథుడుండడు. గ్యాస్ దొరకదు. మంచి ఇళ్ళు దొరకవు. యివన్నీ ఎందుకొచ్చిన అవస్థలు చెప్పండి! హాయిగా వున్న చోట. మరో ఉద్యోగం చూసుకోక! మీకేం ఉద్యోగం దొరకదన్న భయంలేదు. మరో వెయ్యిఎక్కువఇచ్చి కళ్ళ కద్దుకుని తీసుకుంటారు!- ఏమంటారు?"

అనూరాధ మనస్తత్వానికి నాకు జాలి వేసింది. పట్నవాసపు నాగరికతా వ్యామోహంలో పూర్తిగా మునిగిపోయింది. సుఖాలు మరిగి గత కాలపు జీవితాన్ని యేవగించుకుంటున్నది. తన తల్లులు, తండ్రులు, ముత్తాతలు మనుగడ సాగించిన గ్రామాలను అక్కడి వాతావరణానికీ దూరంగా బ్రతకాలని ఆలోచన. అని గ్రహించాను. ఈ భ్రమ వదలగొట్టకపోతే ఎండమావుల్లాంటి నాగరికతా వ్యామోహంలో పరుగెత్తి అలసి. సొలసి నిరాశలో జీవితచరమాంకం గడపాల్సి వస్తుంది. ఇది నా నమ్మకం.

మొండికెత్తాను. "ఇవన్నీ నాకుతెలుసు! అన్నీ ఆలోచించాను. రంగరాజపురం వెళ్ళటం ఖాయం. సామాన్లు సర్దు!" ఆజ్ఞ జారీచేశాను.

రంగరాజపురం జీపులో బయలుదేరి వెళ్ళాం. లారీలో సామాను ముందే వెళ్ళింది. యాభైమైళ్ళు జీపు దొంకల్లో పడి తెల్లటి పొగలాంటి దుమ్ములో అక్కడకు చేరేసరికి పిల్లలు మూడు రోజుల నాడు కొన్న తోటకూర కాడల్లా అయ్యారు. అనూరాధ, బుగ్గల కెంపు, సౌకుమార్యం, నల్లని కురులు, తెల్లని పిపాన్ చీర రూపురేఖలు మాసిపోయాయి.




ఉచితం ఉచితం ఉచితం

**తెల్ల మచ్చలు**

ఏ రకం తెల్లమచ్చలైనాసరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మంవలె నుండి పోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి Address :

**Samaj Kalyan (R.L. 78)**
(P. O) Katri Sarai (Gaya)

వార్తలకు, వ్యాఖ్యలకు
"ఆంధ్ర జ్యోతి"
దిన పత్రికనే చదవండి.

**ఉబ్బసానికి మూలిక**

ఉబ్బసాన్ని తగ్గించే మూలిక ఒకటి రాజస్థాన్ వాసవ్యులు స్వర్గీయ శంభు నాథ్‌గారి మనుమడు శ్రీ కేశవమోహన్ లాల్‌చే (పేదవారికి) పంచి పెట్టబడు తున్నది.

ఈ మూలికను ఒకసన్యాసి శ్రీశంభు నాథ్‌కు ఇచ్చారు. నలభై సంవత్సరాలకు పైగా ఆయన ఉచితంగా పంచిపెట్టారు. ఆయన నిస్వార్థసేవకు మెచ్చి ప్రభుత్వం పింఛను ఇచ్చింది. ఈ సత్కార్యాన్ని తన మనుమనికి అప్పగించి ఆయన సన్యాసి ఆశ్రమము స్వీకరించెను. ఇప్పుడు ఆయన మనుమడు ఈ కార్యభారాన్ని కొనసాగిస్తున్నారు. అయితే భాగ్యవంతులకు ఈ సత్కార్యానికి విరాళమీయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నారు. అనేకమంది ఉబ్బసం రోగులు దీర్ఘకాలవ్యాధి పీడితులు కూడా ఈ మూలిక మూడు మోతాదులు సేవించి ఉపశమనం పొందారు. రోగులు ఈ మూలిక కోసం ఇంగ్లీషులోమాత్రమే వ్రాయండి.

**శ్రీ కేశవ మోహన్‌లాల్**
పో. బా. నెం. 11463, కలకత్తా-6.

(Print Art/K)

వాళ్ళ అవతారాలు చూసి జాలి కలిగింది. అయినా, చిన్ననాటి వూరు, పెద్ద ఉద్యోగిగా వెడుతూ, ఆ మారుమూల గ్రామంలో, పెద్ద ఫ్యాక్టరీ కట్టబోతున్నందుకు గుండె లోతుల్లో సంతోషం వెర్రి కేకలు వేసింది. నే వస్తున్నట్లు మంచి యిల్లు చూసిపెట్టమని కిళ్ళీకొట్టు సత్యానికి వ్రాశాను. యిదే విషయం మా ఫ్యాక్టరీ ఆఫీసు మేనేజరుకూ తెలియపరచాను.

మేం వెళ్ళేసరికి ఆఫీసు మేనేజరు సుందరరాజన్, కంట్రాక్టర్ సుబ్బారెడ్డి, తదితర ఆఫీసు పనివాళ్ళు వేచివున్నారు. సత్యం మటుకు కనబడలేదు.

సుందరరాజన్ చెప్పాడు "సత్యంగారిని కలిశాను సార్! మీ పేరు చెప్పి, ఉత్తరం చూపెట్టాను!"

"ఏమన్నాడు?"

"ఆయనగారు మిమ్మల్ని పూర్తిగా మర్చిపోయినట్టున్నారండీ!"

నే, నమ్మలేదు.

"లక్కీగా, మంచి ఇల్లే దొరికింది సార్! అందుకని ఆయన్ను మళ్ళీ కలవ లేదు."

ఆ రోజు సాయంత్రం అనూ, పిల్లలు కాశీ యాత్రకు వెడుతూ, దారిలో పూట గాని వూళ్లో ప్రయాణ వసతి లేక ఆగిపోయిన తీర్థయాత్రికుల్లా డాబాలో నుంచాల మీద కూర్చొనుంటే నేను టవల్ తీసుకు కృష్ణకు స్నానానికి బయలుదేరాను. వెనుక అంగరక్షకుల్లా సుబ్బారెడ్డి, రంగరాజన్ వెంటరాగా! పెద్ద బజారుగుండా, వెడుతూ సత్యం కిళ్ళీకొట్టు దగ్గర కెళ్ళి సిగరెట్ పెట్టె అడిగాను. పదినోటు యిచ్చి, పెట్రోమాక్స్ వెలుతుర్లో పదీ పరీక్షించి గల్లాలో వేసుకుని "ఆ బ్రాండ్ లేవ్‌సార్!" అన్నాడు. నన్ను చూసి గుర్తుపట్టాడో లేదోమరి!

"ఏ వుంటే అవి యివ్వు!"

అప్పటికీ సత్యం నన్ను గుర్తుపట్టలా! చిల్లర తీసుకుని, "ఏరా నన్ను గుర్తుపట్టలేదా!" అనడిగాను.

సత్యం నావైపొకసారి చూసి "లేదు సార్!" అన్నాడు.

"నేనురా, రవిని" అన్నాను.

సత్యం మొహం ఆముదపు దీపంలా అలాగే వుంది! గుర్తుపట్టలేదని గ్రహించాక, "మనిద్దరం సెకండ్ ఫారం ఒకే బెంచీలో చదువుకున్నాంగదరా!" అన్నాను.

అయినా, సత్యం మొహంలో బలుబు వెలగలేదు. నేనలాగే నిలబడ్డాను!

నా అవతారం, నా వెనకాలవున్న సుందరరాజన్, సుబ్బారెడ్డినీ చూసి ఏమను కున్నాడో సత్యం. "సార్! నే నసలు సెకండ్‌ఫారం చదవలేదు! ...." అన్నాడు.

నేను తికమకపడ్డాను. దొంగవెధవ నాటక మాడుతున్నాడేమో అనుకున్నాను. నేనలా మీనమేషాలు లెక్కబెడుతుండగా నే చూడలేదుగానీ, ఆ కొట్టు దగ్గర దారే పొయ్యేవాళ్లు పదిమందిదాకా పోగయ్యారు.

"సార్! నేను చిన్న సత్యాన్ని! మా అన్న పెద సత్యం. వాడు పోయి పదిహే నేళ్ళు పైగా అయింది మసూచి వచ్చి "

సత్యం మాటలు నమ్మక తప్పలేదు. అయితే నా చిన్ననాటి స్నేహితుడు. నల్లగా చింతగింజలా వుండే సత్యం పోయాడన్న మాట! అక్కడ నుంచి బయలుదేరి వచ్చేశాను.

కృష్ణ దగ్గర కెళ్ళేదాకా, మనస్సులో సత్యమే అతని జ్ఞాపకాలే కదలాడు తున్నాయి. అలనాటి ప్రకారం, మంచి నీళ్ళరేవుకు వెళ్ళాను. అక్కడ నీళ్ళు లేవు. చట్టు తప్ప! ఆశ్చర్యపోయాను స్మశానంలావున్న రేవు చూసి.

"నాగార్జునసాగర్ కట్టాక, ఒడ్డు ఒరుసుకుంటూ వరద రావటం లేదండీ. అధవా వచ్చినా, ఓ పాయలో మాత్రమే నీళ్ళుంటాయి! యిక్కడ చట్టు వుండటం వల్ల నీళ్ళు ఈ రేవుకు రావటంలేదు!" సుబ్బారెడ్డి చెప్పాడు.

నాకళ్ళముందు..కార్తీకమాసం.... తెల్ల వారుఝామున, పల్చటి జరీచీర కప్పుకున్న బాలింతలా వున్న కృష్ణానది. పొగ మంచులో తదేకంగా వెలిగే కార్తీక దీపాల సముదాయం. నిశ్చలంగా నిద్రపోయే పడవలు, దూరాన లంకల్లో చలి కాచుకునే పాలి కాపుల మంటలు, రెల్లుపొదలు.... చింతచెట్లమీద కబోది పక్షుల గోల, పచ్చ గన్నేరుచెట్ల తలల్లోని పూలు,....ఏనుగుల్లా వున్న కొండలు అన్నీ కదలాడి, కడుపులో చేయిపెట్టి కదిపినట్లయింది.

ఊరు మారిందా, నేను మారలేదా- కాలచక్రపు పరిణామ మింతేనా.... అన్న విచికిత్స ప్రారంభమైంది.

"లాంచీల రేవుకెడదాం రాండి!"

సుబ్బారెడ్డి వెంటనడిచాను.

కృష్ణ మారలేదు. అదే చల్లదనం, తియ్యదనం, ఆప్యాయత! కృష్ణలోకి చట్టు మీదనుంచి ఎగిరి దూకి ఈత కొట్టేటప్పుడు గోచీలు నీళ్ళల్లో కొట్టుకుపోయి, దిశమొలతో వొడ్డుకు పరుగెత్తుకుపోయిన రోజులు గుర్తుకొచ్చాయి. ప్రతిరోజూ రెండు పూటలా కృష్ణలో స్నానం, వేణుగోపాల స్వామి ఆలయంలో గోపురాలమీద ఆట, వీరభద్రుడి గుళ్లో చిట్టిగారెల ప్రసాదం, రాత్రిపూట సీతారామయ్య మేష్టారు గారింట్లో వేపచెట్టు క్రింద తతా

ఒక లాంతరుతో ట్యూషనుకు మొత్తం ఇరవై మంది హాజరవటం! పనస చదువుతున్నట్టు ఒకడు సైన్స్. మరొకడు భూగోళం. యింకొకడు తెలుగు. ఆపై మరింకొకడు ఇంగ్లీషు ఇరవై గొంతుల సామూహిక సందడి! అన్నీ గత కాలపు జ్ఞాపకాలేనా! చూసుకునేందుకు, నెమరు వేసుకునేందుకు, పలకరించుకుని. పరామర్శించుకునేందుకు, ఈ నాడు ఏమీలేవా?

స్నానంచేసి వస్తుంటే సుబ్బారెడ్డి అన్నాడు "యిక్కడే మన ఫ్యాక్టరీ కట్టబోయేది!" అని.

లాంచీల రేవునిండా, కొన్ని వందల వేపచెట్లు వున్నాయి. వాటి మధ్య ఆద్యంతాలు తెలియని పరమాత్ముడిలా, ఓ మర్రి చెట్టు!

"మరి ఈ చెట్లు?" ప్రశ్నించాను.

"అన్నీ నరికేస్తున్నాం!"

ఆ మాట విని నిర్వీర్యురాలనయ్యాను. ఎన్నో సంవత్సరాలబట్టీవున్న చెట్లు రేవులో దిగేవాళ్ళకు ఆహ్వానం పలికి. తమ నీడలో సేదతీర్చేవి! ఎండాకాలం పొరుగూరినుంచి వచ్చిన ఎద్దులబళ్ళు ఆ చెట్ల నీడల్లో ఆగి వుండేవి. ఊళ్లో వాళ్ళు సాయంత్రంవేళ వాహ్యాళికొచ్చి. కృష్ణ ఒడ్డున విశ్రాంతి తీసుకునే ప్రదేశమది. ఆ ప్రక్కనే వేణుగోపాలస్వామి ఆలయం! వెన్నెల రోజుల్లో చంద్రుడు ఆ చెట్ల కొమ్మల్లోంచి తొంగి చూడాలని తాపత్రయపడేవాడు. అతని అవస్థ చూసి. ఆలయ ధ్వజస్తంభపు చిరుగంటలు ముసిముసి నవ్వులు నవ్వేవి! గోపురం మీద గూట్లో కాపురముంటున్న పావురాళ్ళు గుసగుసలు చెప్పుకునేవి. వెన్నెల వెలుగులో కృష్ణవేణి సోయగాలతో నడిచి ముందుకు పోతుండేది.

అక్కడ ఫ్యాకరీ కట్టడమా!

"ఇదే అనువైన ప్రదేశమని బోర్డు డైరెక్టర్లు నిర్ణయించారు సార్! పైగా ప్రక్కనే నదివుంది అదొక యెడ్వాంటేజ్ మనకు. ప్రభుత్వం ఈ స్థలం మనకు కేటాయించింది" సుందరరాజన్ వివరించాడు.

ఆ రాత్రి నిద్రపట్టలేదు నాకు!

అనూ, పిల్లలు నిద్రపోలేదు రాత్రి పది తర్వాత కరెంటుపోయి ఫ్యాను ఆడక పోవటంతో!

## 2

## ఆమె

రంగరాజపురంలో .. అయోధ్య వదలి రాముడి వెంట నార చీరలతో అడవులకెళ్ళిన సీతలా గుంది నా పరిస్థితి. ఆయన చెబితే వినరు. అందే మొండి కాదుగానీ కొన్ని విషయాల్లో ఆయన తన అభిప్రాయం మార్చుకోరు. అదితెలిసే. రంగరాజపురం వచ్చాను. వచ్చిన క్రొత్తలో ఆయన క్రొత్తపెళ్ళి కూతురు, కాపరాని కెళ్ళింతర్వాత పుట్టింట్లోకి వచ్చినట్టు వూరంతా తిరిగారు చిన్న పిల్లాడిలా! నన్నూ తీసుకెళ్ళారు.

సీతారామయ్య మేష్టారు దగ్గర ఆయన చదువుకున్నారట. నేనూ, పిల్లలతో ముస్తాబై ఆయనను చూడటానికి వెళ్లాము పాత పెంకుటిల్లు. ఇంటి ముందు వేపచెట్టు ఎండిపోయి వుంది. మేం వెళ్ళేసరికి సీతారామయ్యగారు గోచీ పెట్టుకుని పడక కుర్చీలో చుట్ట త్రాగుతున్నారు. కుడి కాలూ, చెయ్యికి పక్షవాతం! కన్ను కూడా ఉబ్బి. వాచి వుంది ఎర్రగా. అజానుబాహువేమో. అంపశయ్యమీది భీష్ముడిలా వున్నాడు నా కళ్ళకు. దారి పొడుగునా చెపుతూ వచ్చిన సీతారామయ్య మేష్టారుకూ. కుర్చీలో చుట్ట త్రాగుతూ చొంగ కారుస్తున్న ఆయనకూ పోలికేలేదు. మా మిషరూ, ఆయనను చూసి ఖంగు తిన్నారు!

పరిచయాలయ్యాక, ఆయన భార్య రంగమ్మగారు కృష్ణకు నీళ్ళ కెళ్ళి వచ్చింది. పండుముత్తయిదువు వెండి తీగెల్లాంటి జుత్తుతో, పార్వతీ దేవిలా వుంది. మావారు స్తబ్దుగా కూర్చున్నారు మేష్టారు ముందు. ఆయనకు మాటలేదు, ఆ! ఆ! ఆ! అనటం తప్ప! రంగమ్మగారు ఆయన పక్షవాతం గురించీ, కోడళ్ళ రాణీతనం గురించి, కొడుకుల నిర్లక్ష్యం గురించీ చెప్పింది. మేం అక్కడున్న కాసేపూ. వచ్చేముందు నన్ను లోపలకు తీసుకపోయి. ఇల్లు చూపించింది. బెచ్చికలూడిపోయిన గోడలు. ఉప్పు మట్టి లేస్తున్న నేల. పాతపటాలు ఫ్రేములు లేనివీ, అద్దాలు పగిలినవీ. సొట్టలుపడి అరిగిపోయిన యిత్తడి బిందెలు. గిన్నెలూ,........మనుషులూ, వస్తువులూ, ఆలోచనలూ, శిధిలమవుతున్నాయి. ఆ శిధిలాల మధ్య వాళ్ళిద్దరూ!

వచ్చేశాము. ఆ తర్వాత మావారు ఆ మేష్టారుగారి పేరెత్తలేదు.

క్రమక్రమంగా మా వారు గత జ్ఞాపకాల జోలికి పోవటం తగ్గించేశారు. నాకు ఇల్లు, పిల్లలు, రేడియో. సాయంత్రం వచ్చే పేపరుతో కాలక్షేపం. వచ్చిన వారం పది రోజుల్దాకా పిల్లలు హంసల్లా వున్నారు. అంతే. ఆ తర్వాత బళ్లో కాకుల్తో కలిసిపోయారు. బూతులు నేర్చుకున్నారు. బచ్చాలు. చింతగింజలు. కోతికొమ్మచ్చి ఆటలు. రోడ్డుమీద ఈగలు మూగే మిఠాయి తినడం అలవాటు చేసుకున్నారు. రోజు రోజుకీ వాళ్ళ ధోరణీ. ప్రవర్తనా చూస్తుంటే మతిపోయింది. ఓ రోజు వళ్లు చిర్రెత్తుకొచ్చి స్కూలుకెళ్ళాను మేష్టారితో మాట్లాడదామని.

హెడ్మాష్టరు. పొలంలో పంట కోస్తుంటే వెళ్ళాడట! లేడు! మరో పంతులమ్మ కనటానికి శలవు పెట్టింది. వున్న ఒక్కడు స్కూలు బయట బీడీ కాలుస్తూ, ఎవరితోనో మాట్లాడుతున్నాడు.

నన్ను చూసి. ఏ ఆఫీసరో అనుకున్నాడేమో బీడీ పారేసి. పేపరు మడిచి. ప్రక్కన బెంచి లేచి నిలబడి "ఎవరు కావాలమ్మా" అనడిగాడు. చెప్పాను.



# ఆనందమార్గం

ఇద్దరు బాగా తాగి రాత్రి ఓ రోడ్డులో కలుసుకున్నారు.

మొదటి త్రాగుబోతు : ఏమయ్యా! అగ్గిపుల్ల వుంటే ఇస్తావా?

(రెండవవాడు ఇస్తాడు. మొదటివాడు వెలిగిస్తే వెలగదు.)



మొదటి త్రాగుబోతు : ఏమి పుల్ల ఇచ్చావయ్యా ఎంత వెలిగించినా వెలగదు.

రెండవ త్రాగుబోతు : ఎందుకు వెలగదూ? ఇప్పుడే దాంతో నేను వెలిగించుకున్నాను.

★

ఒక ఫారినర్ ఇంగ్లండు నుంచి ఇండియా సందర్శించడానికి వచ్చాడు. ఆయన ఓ బ్రాహ్మణ హోటలుకి వెళ్ళాడు ఆంధ్రాలో.

"ఏమిటి స్పెషల్" అని అడిగాడు. వెంటనే సర్వర్ —

"సార్ టుడే స్పెషల్ ఈజ్ పాయసం" అన్నాడు.

గుండె చేతబట్టుకు బయటకు పరుగెత్తాడు ఆ ఫారినర్. ఎదురుగా వచ్చిన ఓ యువకుడు అతన్ని ఆపి, అతని భయాందోళనలకు కారణం అడిగాడు.

వెంటనే అతను "దే ఆర్ సర్వింగ్ పాయిజన్ హియర్" అన్నాడు.

★

పార్కులో కూర్చొని పరధ్యానంగా ఆలోచిస్తున్నాడో పెద్దమనిషి. అది గమనించిన ఓ జేబుదొంగ వెనగ్గా వచ్చి మెల్లగా జేబులో చెయ్యిపెట్టాడు. ఆ పెద్దమనిషి వాడి చేతిని గట్టిగా పట్టేసి "ఒరే బాబూ! నేను తెలుగు రచయితనిరా. నా జేబులో ఏమీ వుండవ్. కలం తప్ప" అన్నాడు.

—బొనిగల సుకుందరావు

"మరోసారి రండమ్మా" అని నాతో చెప్పి లోపల గదిలోవున్న మా పిల్లల్ని పిల్చుకొచ్చి "తీసుకెళ్ళండమ్మా" అన్నాడు.

"మరేం లేదమ్మా! ఐదు క్లాసులున్నాయి! రెండు పోస్టులు ఖాళీ! ఈరోజు వున్నది నేను. ఎవరికని పాఠం చెప్పేది. వీళ్ళందర్నీ గదుల్లో కూర్చోబెట్టి నే యిక్కడ కావలా కాస్తున్నాను. యిక్కడెందుకు యింటికి తీసుకెళ్ళండి" అన్నాడు

ఆ రాత్రి మావారు తీరిగ్గా వుండగా అడిగాను. "ఆ వెధవ స్కూల్లో.... మనవారసులు యిప్పుడు చదువు వెలగబెడుతున్న స్కూల్లోనేనా మీరూ చదివింది?."

ఆయన నా వేపు అదోలా చూసి. "ఏం?" అన్నారు.

"అహా! అక్కడ విద్య ప్రారంభించి మీరు ఇంజనీరు అయ్యారంటే విశేషమే!"

"ఏమో?"

"మనవాళ్ళు యిక్కడే మరో రెండేళ్ళు చదివితే వీళ్ళకు రాని బూతు మాటలూ, చెయ్యని ఘనకార్యాలూ వుండవు."

"బురదలోనే కమలం పుట్టింది!" ఆయన జవాబు!

"నిజమే! పంది బురద మెచ్చు అని అన్నారు" అనన్నాను.

అంతే. ఆ తర్వాత ఆయన రెండు రోజులు నాతో మాట్లాడలేదు.

నేనే నడుం కట్టి. రాత్రిపూట పిల్లలకు చదువు చెప్పటం మొదలెట్టేను. వెధవలు చెడ తిరిగొస్తారేమో. నే పుస్తకం పుచ్చుకోవటం ఆలస్యం. కొడిగట్టిన ఎర్ర కిరసనాయిలు దీపాల్లా మొహాలుపెట్టి.నిద్రకుపక్రమించేవారు.

నా మటుకు ఈ అరణ్యవాసంలోంచి పారిపోవాలనే వుంది ఎప్పటి కప్పుడు. ఆయన మాత్రం. ప్లాను, ఎస్టిమేట్లు ముందేసుకుని, కొంపలోవున్న కాసేపు ఒక ధ్యానంలో వుండేవారు. వర్క్‌స్పాట్‌లో రంకెలు కేకలేశేవారు. అది నే ఓరోజు వెళ్ళబట్టి తెలిసింది. యింట్లో చాలా సాధువులా వుండే ఆయన, ఆఫీసులో సింహంలా గర్జించటం చూసి ఆశ్చర్యమేసింది.

పడిపోయిన చెట్లు, సున్నపు గీతలు. గోతులు. లంబాడీల అరుపులు. మేస్త్రీల అదలింపులు, మిషన్ల రణగొణ ధ్వని వాటిమధ్య ఈయన ధ్వంస మవుతున్న సైన్యంమధ్య సైన్యాధిపతిలా మావారు కనబడ్డారు.

"ఇదంతా పూర్తయి ఫ్యాక్టరీ మొదలయ్యేసరికి యెన్నేళ్ళు పడుతుంది?"

బాల గోపాలం



"నేనే అమ్మనైతే"

"మూడేళ్ళు!"

"అంటే యింకా రెండున్నర సంవత్సరాలన్న మాట!"

ఆయనమాట్లాడలేదు. కానీ మొహంలో నిర్వేదం. నిరాశ, కనుపించాయి. ఆ విషయమే అడిగాను ఓరోజు "ఎందుకలా చిక్కిపోతున్నారు! వంట్లో బాగోలేదా?"

"ఆరోగ్యం బాగానే వుంది. మనస్సే బాగుండటంలేదు!"

"అదేం?"

ఆయన సమాధానం చెప్పలేదు.

బ్రతిమలాడాను బుజ్జగించాను.

"అనూ! ప్లీజ్! బలవంత పెట్టకు. నాకు కవిత్వం రాదు! వస్తే చెప్పగలిగే వాణ్ణి!" అన్నారు సీరియస్‌గా!

ఓ రోజు పూర్తిగా డస్సిపోయి. డీలాపడి వచ్చారింటికి! నాకు గాభరా ఎక్కువ! ఆయన్ను అలా చూసే సరికి వళ్ళంతా చెమటలు పట్టాయి. నన్ను అలా చూసి. ఏమనుకున్నారో ఏమో. "ఏం భయపడాల్సింది లేదు : అనూ! ఈ రోజుతో పూర్తయింది!"

"ఏమిటి?"

"ఎంత ప్రయత్నించినా మర్రిచెట్టును నిలపలేకపోయాను. నా అనుభవం చాలలేదు. ఆ చెట్టును కొట్టెయ్యాల్సి వచ్చింది. ఈపాటి క[illegible]కూడా నేలకూలే వుంటుంది."

ఆయనమాటలు అర్థం కాలేదు. మరీ

## బాల గోపాలం



*బాల పండితుడొచ్చాడోచ్ !*

ఫొటో : కె. ఎల్. ప్రసాద్, బరంపురం

---

బీ. పీ. ఎక్కువైంది నాకు!

"నీకు తెలియదుగదూ! ఓ మర్రిచెట్టుందిలే! దాన్ని కొట్టెయ్యడం ఇవేళతో పూర్తవుతుంది."

మనిషి మామూలుగానే వున్నారు. మా టల్లో పొంతన లేదు తెల్లారేసరికి ఆయన మొహంలో కళొచ్చింది. చాలా సరదాగా కబుర్లు చెప్పారు. ఆ రోజు ఇంట్లోనే వున్నారు. పిల్లల్ని బడికి పోనివ్వలేదు. ఇక్కడికొచ్చినతరువాత ఆయనలో చైతన్యం మళ్ళి యిన్నాళ్ళకు కనుపించి నా గుండె బరువు తగ్గింది.

సాయంత్రం కృష్ణలో స్నానం చేసి, వేణుగోపాలస్వామి గుళ్ళోకెళ్ళాల.

పురాతన దేవాలయం అది. వాసిరెడ్డి వెంకటాద్రి రాజావారి హయాంలో బాగు చేయించి ధూపదీప నైవేద్యాలు యేర్పాటు చేయించారుట! మావారు చెప్పినసంగతిది.

మేం వెళ్ళేసరికి, ఆచార్లవారిచిన్నోడూ, మరొకడూ కూర్చుని బీడీలు కాలుస్తూ, పులిజూదం ఆడుతున్నారు ఆచార్లబ్బాయి చినిగిన పట్టుపంచ, మరొకడు పూర్తిగా చిరిగిన లాగూతో !

మా వారికి అంతకోపం రావటం అదే నే చూట్టం! ఆచార్లవారి అబ్బాయిని కొట్టబోయేంత పని చేసి, "వెధవా! క్లబ్ అనుకున్నావురా? దైవసాన్నిధ్యంలో బీడీలు కాలుస్తున్నావా! సిగ్గులేదూ! మళ్ళి యిలాంటి అప్రాచ్యపు పని చేస్తే విసిరేస్తాను కృష్ణలోకి" అని "పద గుళ్ళోకి" అని కసిరారు.

పదిహేనేళ్ళ ఆచార్లూ గుడ్లు తేలేసి బిక్కుబిక్కుమంటూ గుళ్ళోకి వచ్చాడు

వేణుగోపాలస్వామివారు కుచేలుడి డ్రస్‌లో వున్నారు, ప్రమిద వెలుతుర్లో దీనంగా చూస్తూ. గుడంతా గబ్బిలాల కంపు.

"పూజ చేస్తావా?"

నాకు మంత్రం రాదండీ!"

"మరేం వచ్చు?"

"తీర్థం యిస్తాను, శఠగోపం పెడతాను."

"అఘోరించకపోయ్యావూ! యిక్కడ నువ్వేనా పూజారివి? మీ అన్నయ్యలుండాలిగా—ఏమయ్యారు!"

ఆచార్ల కుర్రోడు కాస్త స్తిమితపడ్డాడు. మావార్ని చూసి అప్పుడు.

"మా పెద్దన్నయ్య సినిమాల్లో తబలా వాయిస్తాడండి. రాధన్నయ్య క్రిష్టియన్ అమ్మాయిని చేసుకుని, ఎక్కడో వున్నాడండి. నేను ఆఖరివాణ్ణి!"

"మరి మంత్రాలెందుకునేర్చుకోలేదు."

"మా నాన్నే నేర్పలేదండి! నేను ప్రైవేటుగా మెట్రిక్ పరీక్ష కెడుతున్నానండి!"

"ఈ దేవాలయానికి మాన్యం వుండాలిగా! అది మీ క్రిందనే వుందా?"

"లేదండి! ధర్మకర్తగారు సాగు చేసుకుంటున్నారు! మాకు దీపం, నైవేద్యం పెట్టినందుకు నెలకో పాతిక యిస్తారండి!" క్షణం ఆగి మావారి కవళికలు పరిశీలించి "అందుకే గుడిలో మంత్రపుష్పం చెప్పమనే కన్నా, తద్దినం మంత్రాలు నేర్చుకుంటే మంచిదని మా నాన్నగారు అంటారండీ" అనన్నాడు.

మావారి కళ్ళల్లో నీళ్ళు గిర్రున తిరిగాయి!

"ఎంతో ఆశగా యిక్కడ కొచ్చాను అనూ! ప్చ్ ...." అన్నారాయన ఆర్తి. ఎందుకన్నారో, ఏ దృష్టితో అన్నారో నాకు తెలియదు.

ధూపదీప నైవేద్యాలు లేక పడి వున్న విగ్రహాల్లా తయారైన పిల్లల్ని చూసి రోజు రోజుకూ చైతన్యం లేక పడివున్న నన్ను చూసుకుని నిట్టూర్చాను! అంతకంటే ఏం చెయ్యలేక.

నన్ను చూసి, వళ్ళంతా చీడతో, చీమలతో వున్న బాదం చెట్టు, బోసిగా నవ్వింది. - చవితి చంద్రుడు మేఘాల కౌగిలింతలోకి వెళ్ళిపోయాడు.

## 3

## అతడు

రోజులు, వారాలు, నెలలు గడుస్తూనే వున్నాయి. ఫ్యాక్టరీ పని చురుకుగా సాగుతున్నది. పనిలో ఇంప్రూవ్‌మెంట్ చూసి, మా యం. డి. సంతోషించాడు. ఆ రాత్రి విందు జరిపించాను. కోడి మాంసం, ఫారెన్ విస్కీ, సుబ్బారెడ్డి ఘనంగా




నీ శత్రువులనుండి నీవు తప్పించుకొనడం సాధ్యమే కాని నీవు చేసిన పాప కృత్యం నుండి నీవు తప్పించుకొనలేవు. అది జీవితమంతా నిన్ను వెంబడిస్తూనే వుంటుంది.

—తిరువళ్ళువార్

* * *

కన్నీటి బిందువులకన్నా చిరునవ్వులే విలువైన సంపద.

—శ్రీ అరవిందులు

* * *

కదులుతున్న అద్దంలో మన ప్రతిబింబాన్ని చూడలేనట్లే, సంక్షుభితమైన మనస్సు సత్య ప్రకాశాన్ని కాంచలేదు.

—జగద్గురు శంకరాచార్యులు

* * *

విశ్వాసపాత్రమైన విజ్ఞత, గుణశీలం కలిగి, చిత్తశుద్ధితో, న్యాయ దృష్టితో తన అభిప్రాయాలను వెల్లడించగలవాడే నిజమైన స్నేహితుడు.

—రాబర్ట్ హాల్

* * *

ప్రతి వ్యక్తీ హక్కుల కొరకే పోరాడుతూ విధులను విస్మరిస్తే అరాచకం తప్పదు.

—గాంధీజీ

* * *

మానవులు ఒకరి నొకరు ప్రేమించుకోవడానికి బదులు, ద్వేషించుకోవడానికి చాలినంత మతం ఈ లోకంలో వున్నది.

—జోనాథన్ స్విఫ్ట్

* * *

వర్షానంతరం మెరిసే సూర్యకాంతి వంటిది ప్రేమ, రాత్రివేళ విజృంభించే తుఫానువంటిది మోహం.

—షేక్‌స్పియర్

* * *

ప్రేమతో రక్షించాలని భగవంతుడు చాచిన హస్తం నీడను చూసి చీకటి అని భయపడడం మన అవివేకం.

—ఫ్రాన్సిస్ థాంప్సన్

సేకరణ:

—వి. బాలకేశవులు

ఏర్పాటు చేయించాడు. కృష్ణ ప్రక్కనే వున్న గెస్‌హౌస్‌లో యం. డి. మరీ సంతోషించాడు. అదే సుబ్బారెడ్డికి కావాల్సింది. నేనూ అదే కోరుకుంటున్నాను.

"నన్ను హెడ్ క్వార్టర్స్‌కి బదిలీ చేయించండి."

చింత నిప్పుల్లాంటి కళ్ళతో చెర్రీ ఫ్రూట్‌లా యెరుపెక్కి, మొద్దుబారిన చెంపల్తో వున్న నాలుగు వెంట్రుకలకూ డై చేసి, అందంగా దువ్విన క్రాపుతో, పుల్‌సూట్‌లో వున్న యం. డి. నా మాటకు ఆశ్చర్యపోయాడు.

"వై?"

"అవేం అడగొద్దు! నా క్కావాలి అంతే!"

నాకు తెలుసు, నా అవసరం కంపెనీ కెంతయినా వుంది. అది యం. డీ కి తెలుసు పూర్తిగా.

"సరే!" అన్నాడు.

ఎందుకో ఆజన్మ కారాగార శిక్ష వేసిన వాడు జైలు నుంచి విడుదలవుతున్నట్లు అనిపించింది నాకు. లోపల సంతోషం వెర్రికేక వేసింది. ఎంత త్వరగా వెళ్ళి ఈ వార్త అనూకి చెబుదామా అన్న ఆత్రుత కలిగింది.

"మిష్టర్ రావ్! - ఈ రాత్రి నువ్విక్కడే వుండాలి! రెడ్డి, ఆ టీన్లు తెప్పిస్తున్నాడు. ఎంజాయ్ చేద్దాం వుండు."

నా కర్థం కాలేదు యం. డి. మాటలు. ఆయన కళ్ళల్లో చికిలింత వుంది. పెదాలపై చిరునవ్వు వుంది. ఆయన శరీరంలో తెచ్చి పెట్టుకుంటున్న యౌవనం వుంది. అలా అనిపించింది నాకు!

"రావ్‌గారిని పోనివ్వండి" సుబ్బారెడ్డి నవ్వాడు యం. డీ. ని చూసి.

"నో! నో! అత సుండాల్సిందే! తెల్లారేక నేను హెడ్ క్వార్టర్స్‌కీ ఆయన యింటికీ.... ఓకే!.... సరుకు పంపించు" యం. డీ. పలికాడు.

మొహమాటం, నాకు బదలీయిస్తున్నందుకు కృతజ్ఞత! లోపల హుషారిస్తున్న విస్కీ, విరియకాస్తున్న వెన్నెల, కృష్ణపై నుంచి వచ్చే మలయమారుతం, నా కాళ్ళకు బంధాలు వేశాయి.

నిశ్శబ్దం గస్తీ కట్టిన, ఆ గదిలో రాబోయే అనుభవాన్ని వూహించుకుంటున్న యం. డీ. వచ్చే సరుకు ఏమిటా అని నేనూ మిగిలాం. లైటు చుట్టూ మత్తెక్కిన పురుగులు క్యాబరే డాన్సు చేస్తుంటే, దోమలు సంగీత కచేరీ చేస్తున్నాయి.

సరుకొచ్చింది జీపులో! సుబ్బారెడ్డి తీసుకొచ్చి గదిలో వుంచి "నేబయట వుంటాను" అని తలుపు దగ్గరగా వేసి వెళ్ళాడు.

"సెలక్ట్ ఫస్ట్!"

ఇద్దరమ్మాయిలు పులుల ముందు మేకల్లా శరీరాల్లో యౌవనం, కళ్ళల్లో బెదురుతో, యుగాల తరబడి మారుమూల గుహల్లో పడివున్న అజంతా శిల్పసుందరుల్లా నిలబడ్డారు!

నిషా జారుతున్నది! శరీరంలో రక్తం, మనిషిని కరిచి పారిపొయ్యే పాములా, పరుగుతీసున్నది. గుండెల్లో మంట!

నిశ్శబ్దాన్ని ఛేదించాను, ఏకాంతం కోరి!

కాంతం, నా వెంట గదిలో కొచ్చింది ఆ రాత్రిని పంచుకునేందుకు! అప్పుడే పేరడిగితే "కాంతం" అని చెప్పింది!

"ఏ వూరు?" చొక్కా విప్పి విసిరేస్తూ అడిగాను.

"కొత్త పెళ్ళికూతురులా సిగ్గుపడి, కిటికీ దగ్గరగా నిలబడి "ఈ వూరే!" అంది.

"ఎవరమ్మాయివి?"

కాంతం సూటిగా చూసింది! ఆ చూపు వేటగాడు గురిపెట్టిన బాణంలా వుంది.

"అవన్నీ అవసరమా?"

"నాక్కావాలి!" మొండిగా జవాబిచ్చాను? ఆమె పొగరు చూసి!

"దాసయ్యగారి రెండో కూతుర్ని."

"ఏ దాసయ్య?"

"ఈ వూళ్లో వుంది ఒకే దాసయ్య!"

నా కాళ్ళ క్రింద నేల చీలిపోతున్నట్లు అనిపించింది! వళ్ళంతా పులి నోటబడి తప్పించుకున్న వాడిలా, చల్లగా అయింది!

"మీకు తెలుసా!"

నే మాట్లాడలేదు.

నాకు తెలిసిన దాసయ్యగారు ఆస్తిపరుడు. వూళ్లో వ్యవహర్త! ఆయన ఆ రోజుల్లో మకుటం లేకుండా తిరిగిన మహారాజు!

"యిదేం ఖర్మ!"

కాంతం నవ్వింది! ఆ నవ్వు, ఆ కాంతం దాసయ్యగారి రెండో కూతురు! కాదని తెలిస్తే ఆనందించేవాడినేమో! మురిసిపోయి అక్కున చేర్చుకునేవాడినే! కానీ, ఆమె దాసయ్య కూతురు!

అవును అదే రూపం, పోలికలు, లీలా మాత్రంగా ఆమెలో కనుపిస్తున్నాయి.

"బళ్ళు-ఓడలూ, ఓడలు బళ్లూ అవుతాయిగా! మా పరిస్థితీ అంతే."

నే నమ్మలేదు. కొండ వుండాల్సిన చోట కనీసం చిన్నరాయయినా వుండాలన్నది నే నెరిగిన నిజం.

"పూర్తిగా చెప్పు!"

చెమట తుడుచుకున్నాను. ప్రక్క గదిలో పులి మేకతో సరసాలాడుతున్నదనేందుకు సాక్ష్యంగా, మూలుగు వినిపిస్తోంది.

"మేం పుట్టేసరికి, ఆయన కరి మ్రింగిన వెలగ పండు! ఊహొస్తుండగా, ఆయన కన్ను మూశారు. గారాబం చదువు నియ్యలేదు. ఆస్తి పొయ్యాక బ్రతికేందుకు మిగిలింది, అప్పుడే వచ్చిన యౌవనం, మా పూర్వీకులు గొప్పవారన్న అహంకారం! ఈ నాడు ఆ అహంకారం పోయి మిగిలింది నేనూ, మా అక్క. అది మొగుడు వదిలేస్తే ఇక్కడ కొచ్చింది. నేను మొగుడు దొరక్క యిక్కడే వున్నాను!"

"ఇలా ఎందుకు తగలడ్డారు?"

"దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకుందామని మాత్రం కాదు! యింతకన్నా పరువుగా బ్రతకలేక. ఆకలికి తట్టుకోలేకా!"

ఆ రాత్రి కాళరాత్రి నా పాలిట! కళ్ళ ముందు అందమైన సౌధాలు కూలిపోతున్న భ్రమ! కాలగతిలో గతం కాలిపోతున్న అనుభవం! ★

## పవిత్ర రుద్రాక్ష

పవిత్ర రుద్రాక్షలు 1 నుండి 14 ముఖముల గౌరీశంకర్, రుద్రాక్ష, చందన్, తులసి, జపమాలలు, అదృష్ట నవరత్నములు లభించును. కోరిన వారికి ధరలపట్టికపంపబడును. దయచేసి సంప్రదించండి.

SHREE JAGADAMBA
BHAWAN (A.J.)
SONIPAT— 131 001.

ఉచితం ఉచితం ఉచితం

## తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనా సరే వానిరంగు మరియు ఎర్రమచ్చల రంగు మా ప్రఖ్యాత ఔషధం "డాగ్ వినాశక్" వాడిన యెడల మూడు దినములలో మారును. అటుపైన మామూలు చర్మమువలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితముగా పంపెదము. వెంటనే వ్రాయండి

Jeevan kalyan (B.B.8)
P.O. KATRI SARAI (GAYA)